ప్రకాశం జిల్లా తేది:30.03.2025

తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన సందర్భంగా జిల్లాలోని ప్రముఖ దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్ దామోదర్ ఐపీఎస్ గారు

ప్రకాశం జిల్లా పోలీస్ సిబ్బందికి మరియు ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియచేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ గారు

శ్రీ విశ్వావసు నామ సంవత్సర (ఉగాది) పండుగ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి భక్త జన సేవా సమితి ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో వేంచేసియున్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం నందు నిర్వహించిన శ్రీ సీతారాములస్వామి వారి పూజా కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్ దామోదర్ ఐపీఎస్ గారు సతీసమేతంగా పాల్గొన్నారు. అనంతరం ఎస్పీ దంపతులు నూతన పంచాంగావిష్కరణ చేసి, పంచాంగ వితరణ కావించి భక్తులకు పంపిణీ చేశారు. దేవాలయం ఆవరణలో రాగి మొక్కను నాటారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు పోలీస్ సిబ్బందికి మరియు జిల్లా ప్రజలకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు (ఉగాది) తెలియచేసినారు. పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఉత్సాహంగా జరుపుకోవాలని, ప్రజలంతా సుఖ, సంతోషాలు, ఆయురారోగ్యాలతోను, అష్టైశ్వర్యాలతోను తులతూగాలని ఆకాంక్షించారు.

ఉగాది పర్వదినం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రముఖ దేవాలయాలు, తిరునాళ్ళు జరిగే ప్రదేశాలలో అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేశామని, ప్రజల వాహనాలు రద్దీ వలన ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నామని, ప్రత్యేక పార్కింగు ప్రదేశాలను ఏర్పాటు చేశామన్నారు. దేవాలయ ప్రాంగణాలలో బ్యారికేడ్లు ఏర్పాటు చేసేమన్నారు. క్యూ లైన్లు వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సిబ్బందిని నియమించామని, దొంగతనాలు జరగకుండా అనుమానిత వ్యక్తులపై కూడా నిఘా ఉంచామన్నారు.

ఒంగోలులోని జిల్లా పోలీస్ క్వార్టర్స్ లో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానము నందు 30.03.2025 నుండి 07.04.2025 వరకు వసంత నవరాత్రోత్సవములు జరుగును.

ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐలు సీతారామి రెడ్డి, రమణారెడ్డి, ఖాసీం వల్లి, ఎఆర్ఎస్సైలు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ యం.రమణ దీక్షితులు, యం.దక్షణా మూర్తి, శ్రీ సీతారామచంద్ర స్వామి భక్త జన సేవా సమితి సభ్యులు మరియు భక్తులు పాల్గొనారు.






హస్ర నామ తత్తుల్యం రామనామ వరాననే

